www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -279 మంగళవారం 24 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

# ఈ నెల 30న కేబినెట్ సమావేశం

**సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ**

**ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతికుమారి**

**రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశం**

హైదరాబాద్:డిసెంబర్ 23 ప్రజావినికిడి: ఈ డిసెంబర్ 30న తెలంగాణ మంత్రివర్గం సమావేశం కానుంది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రైతు భరోసా, రేషన్ కార్డుల విధివిధానాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. భూమి లేని నిరుపేదలకు నగదు బదిలీపై, యాదగిరిగుట్ట ఆలయ బోర్డుపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

**స్వయం సహాయక బృందాలకు శుభవార్త**

స్వయం సహాయక బృందాలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి కోసం తొలి విడతలో 231 ఎకరాల్లో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. స్వయం సహాయక బృందాలకు ఉపాధి కల్పన,



సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వడంపై సీఎస్ ఈరోజు సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 231 ఎకరాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు ఆలయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు.

## ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

**హైదరాబాద్ సంస్థానంలో జన్మించిన శ్యామ్ బెనగల్**

**శ్యామ్ బెనగల్‌కు పేరు తెచ్చిన అంకుర్, మంథన్, జుబేదా తదితర సినిమాలు**

**ఇటీవలే 90వ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న శ్యామ్ బెనగల్**



ముంబై, డిసెంబర్ 23 ప్రజావినికిడి: భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెంబర్ 14న హైదరాబాదు తిరుమలగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే సహా పలు అవార్డులు వరించాయి. శ్యామ్ బెనెగల్‌గా ప్రఖ్యాతిగాంచిన బెనగళ్ల శ్యామ్‌సుందరరావు హైదరాబాద్‌లోని తిరుమలగిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. **మిగతాది 2లో...**

## పివికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

హైదరాబాద్,డిసెంబర్ 23 ప్రజావినికిడి: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ తన నివాసంలో పివి చిత్రపటం వద్ద ఘనంగా నివాళి అర్పించారు. పివి ప్రధానిగా చేసిన సేవలను స్మరించుకున్నారు. దార్శనిక నేత పివి అని కొనియాడారు. తెలుగు ముద్దుబిడ్డ ప్రధానిగా దేశానికి దిశా నిర్దేశం చేశాడని కీర్తించారు.



## కెసిఆర్,హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు

హైదరాబాద్:డిసెంబర్ 23 ప్రజావినికిడి: మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరారు. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజాధనం వృథా అయ్యిందని రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు.దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కెసిఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కెసిఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది.



## ప్రశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు

**: హరీశ్ రావు**

**కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందన్న హరీశ్ రావు**

**కొత్త పథకాలు ఇవ్వలేదు.,.**

**ఉన్న పథకాలు కూడా బంద్ చేశారని ఆగ్రహం**



2లో.

## పెట్టుబడులను మరింత ఆకర్షించేలా

**వచ్చేనెలలో సిఎం రేవంత్ దావోస్ పర్యటన**

**రూ.50 నుంచి 80 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు**

హైదరాబాద్: డిసెంబర్ 23 ప్రజావినికిడి: రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్శించేలా సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగనుందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ జనవరిలో సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా సుమారుగా రూ.42 వేల కోట్ల పైచిలుకు పెట్టుబడులను తెలంగాణకు తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలోనే వచ్చేనెలలో సిఎం రేవంత్ దావోస్ పర్యటించనున్న నేపథ్యంలో అక్కడి నుంచి పెట్టుబడులు**మిగతాది 2లో...**



## అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

**నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం**



హైదరాబాద్, డిసెంబర్ 23 ప్రజావినికిడి: సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

## ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు

2లో.

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు**

**- యువతను అభినందించిన ప్రధాని**



# పారదర్శకంగా ఉద్యోగనియామకాలు

## రోజ్‌గార్ మేళాలో నియామకపత్రాలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ డిసెంబర్ 23 ప్రజావినికిడి: అభ్యర్థుల ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు. దేశ వ్యాప్తంగా 71 వేల మందికి నేడు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారుల మాట విని మోసపోవద్దని ఉద్యోగార్థులకు సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 10 రోజ్ గార్ మేళాలు పూర్తి అయ్యాయని, ఇది 11 వ మేళా అని ఆయన అన్నారు. ఈ రోజుతో కలుపుకొని సుమారుగా పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నా. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలి, ఖాళీలు ఉండొద్దు అని ప్రధాని ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకే రెగ్యులర్ గా నియామకాలు జరుగుతున్నాయని

ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేది.. ఇప్పుడు పూర్తిగా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, నా మంత్రిత్వ శాఖలో మొత్తం రెగ్యులర్ కాంట్రాక్టు ఇతర కలిపి 8 లక్షల ఉద్యోగులు ఉంటారు? ఖాళీలను వెంటనే భర్తీ చేస్తున్నామన్నారు. కరోనాతో ఎన్నో దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అయ్యాయని, మన దేశంలో తయారు అవుతున్న మొబైల్ ఫోన్‌లను అభివృద్ధి చెందిన దేశాలకు ఎగుమతి అవుతున్నాయని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మన దేశంలో 5జి సేవలు అందుతున్నాయి? చాలా దేశాల్లో 5జి లేదని ఆయన అన్నారు. అతి తక్కువ ఛార్జ్ తో నెట్ సేవలు అందిస్తున్న దేశం మన దేశం అని, దేశం లో జఖఎ/డిజిటల్ ట్రాన్సాక్షన్స్ పెరిగాయన్నారు. డిఫెన్స్ పరికరాలు ఎగుమతి చేస్తున్నామన్నారు. మన దేశ యువత అతి తొందరలోనే ప్రపంచాన్ని శాసిస్తుందన్నారు కిషన్ రెడ్డి. మన తల్లి దండ్రులను, మన గ్రామాన్ని, మన మాతృ దేశాన్ని, మన గురువులను ఎప్పటికీ మరవకూడదన్నారు. అభివృద్ధి, సంక్షేమం అందరికీ చేరాలన్నదే తమ ఆకాంక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హాకీంపేట్‌లోని నిసా కేంద్రంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 340 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే 8.50 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. కేంద్ర ఉద్యోగాల్లో అన్ని శాఖల ఖాళీలు భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రశ్నిస్తే చాలు రేవంత్ రెడ్డి పగబడుతున్నారు: హరీశ్ రావు

**రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు అన్యాయం చేశాడని విమర్శ**

**కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందన్న హరీశ్ రావు**

**కొత్త పథకాలు ఇవ్వలేదు.,. ఉన్న పథకాలు కూడా బంద్ చేశారని ఆగ్రహం**



హైదరాబాద్, డిసెంబర్ 23 ప్రజావినికిడి:
ప్రభుత్వాన్ని ఎవరైనా అడిగినా... ప్రశ్నించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు, అన్ని మతాలకు అన్యాయం చేశాడని విమర్శించారు. కేసీఆర్ ఉండగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహించామన్నారు. ఈ ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడినవన్నీ అబద్ధాలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగిన వాళ్ళను బెదరగొడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో క్రైమ్ రేటు 41 శాతం పెరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి సీఎంగా... హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడన్నారు. ఏడాదిలో తొమ్మిది మతకల్లోలాలు చోటు చేసుకున్నాయన్నారు. ఆరు గ్యారెంటీలపై చేతులెత్తేశారని ధ్వజమెత్తారు.నమ్మి ఓటేసిన ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని ఎద్దేవా చేశారు. ఏడాది పాలనలో కొత్త పథకాలు ఇవ్వకపోగా... బీఆర్ఎస్ హయాంలో ఉన్న పథకాలను కూడా బంద్ చేశారన్నారు. రైతు బంధు ఎప్పుడు ఇస్తావని అడిగితే... రెండు గంటల పాటు చెత్త ఉపన్యాసం ఇచ్చారని విమర్శించారు. కౌలు రైతులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎలాంటి కోతలు లేకుండా ప్రతి కూలీకి రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతుబంధును ఆపలేదని గుర్తు చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అయిందని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు. మెదక్ జిల్లాలో ఒకేరోజు ముగ్గురు రైతులు, ఏడాది కాంగ్రెస్ పాలనలో వందలాది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కానీ ముఖ్యమంత్రి ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదక్ వస్తున్నారని నిలదీశారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకున్నారని, వడ్లు కూడా కొనలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు.

# ఏడాదిన్నరలో పదిలక్షల ఉద్యోగాలు




**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియామకపత్రాలు - యువతను అభినందించిన ప్రధాని**
**దేశ చరిత్రలో ఇదో అతిపెద్ద రికార్డు -దేశాభివృద్ధిలో యువతే కీలక పాత్ర**

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 ప్రజావినికిడి:
తమ పాలనలో యువతకు పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గత ఒకటిన్నర ఏళ్లలో 10 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. దేశ చరిత్రలో ఇది పెద్ద రికార్డ్ అని పేర్కొన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో నిజాయతీ, పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నేడు జరుగుతున్న రోజ్‌గార్ మేళాలోనూ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కొత్తగా నియామకమైన 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కొత్తగా నియమితులైన వారిని అభినందించారు. భారతదేశ యువతతో మాట్లాడేందుకు తాను కువైట్ నుంచి రాత్రి భారత్ వచ్చానని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత దేశంలోని యువతతో తన మొదటి కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన వారి కుటుంబాలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భారతదేశ యువత సామర్థ్యాన్ని, ప్రతిభను పూర్తిగా వినియోగించుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ప్రధాని ఉద్ఘాటించారు. దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తారని.. వారిలోని సామర్థ్యాలను వినియోగించుకోవడం ద్వారా ప్రభుత్వం మరింత ముందుకువెళ్తుందని అన్నారు. ఇలా ఉద్యోగాలు పొందినవారంతా భక్తితో, నిజాయతీతో దేశం కోసం పని చేస్తున్నారని.. ఇలాగే ముందుకుసాగితే 2047 కల్లా వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి యువత పైనే ఆధారపడి ఉంటుందని.. అయితే గత ప్రభుత్వాలు వారికి సరైన ఉపాధి కల్పించకపోవడం వల్ల దేశం వెనకబడిపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని.. అందుకనుగుణంగా మేక్‌ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భారత్ అన్నిరంగాల్లో ముందుకువెళ్తుందని.. అంతరిక్షం, రక్షణ, మొబైల్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, పర్యటక రంగాల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళాలో అందించిన నియామక పత్రాల్లో అధిక సంఖ్యలో యువతులు ఉన్నారని మోదీ పేర్కొన్నారు. మహిళలు అన్నిరంగాల్లో స్వయంప్రతిపత్తిని సాధించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అన్ని ప్రాంతాల యువతకు అనుకూలంగా ఉండేందుకు 13 భారతీయ భాషల్లో రిక్రూట్‌మెంట్ పరీక్షలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. రోజ్‌గార్ మేళా ద్వారా ఈ దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రధాని మోదీ ప్రస్తావించారు. గత 10 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, సంస్థల్లో ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలనే ప్రచారం జరుగుతోందన్నారు. నేటికీ 71,000 మందికి పైగా యువతకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో మా ప్రభుత్వం దాదాపు 10 లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలను శాశ్వతంగా కల్పించిందని మోదీ పేర్కొన్నారు. ఇది స్వతహాగా భారీ రికార్డు అని ప్రధాని అన్నారు. ఈ విధానంలో యువతకు శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించేందుకు గత ప్రభుత్వాల హయాంలో ఇలాంటి చొరవ జరగలేదని, నేడు దేశంలో లక్షలాది మంది యువత ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువత బలం, నాయకత్వం నుంచే పుడుతుందని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకమైన సంప్రదాయం నుంచి వస్తున్న యువత పూర్తి భక్తి, నిజాయితీలతో దేశ సేవలో నిమగ్నమై ఉన్నందుకు సంతోషిస్తున్నట్లు ప్రధాని అన్నారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పమన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో పూర్తి విశ్వాసం ఉందన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక విధానాలను తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారత్ ప్రచారం, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా, డిజిటల్ ఇండియా ఇలా ప్రతి స్కీమ్ యువతను కేంద్రంగా చేసుకుని రూపొందించినట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ తన విధానాలను మార్చుకుంది. భారతదేశం తన రక్షణ రంగంలో తయారీని ప్రోత్సహించింది. దీనిలో యువత ఎక్కువగా లాభపడింది. నేడు భారతదేశ యువత కొత్త విశ్వాసంతో నిండి ఉంది. ప్రతి రంగంలోనూ యువత విజయపతాకం రెపరెపలాడుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అవతరించామని ప్రధాని గుర్తు చేశారు. భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా ఉంది. ఈ క్రమంలో ఒక యువకుడు తన సొంత స్టార్టప్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నప్పుడు, వారు పూర్తి పర్యావరణ వ్యవస్థను పొందుతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో నేడు దేశంలోని వేలాది మంది యువత జీవితాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ.. ఈ రోజు ఇచ్చిన 71,000 ఉద్యోగాల్లో 29 శాతానికి పైగా ఓబీసీలు, 15.8 శాతం షెడ్యూల్ కులాలు, 9.6శాతం షెడ్యూల్ తెగలు ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే ఎన్డీఏ హయాంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో వెనకబడిన తరగతుల రిక్రూట్‌మెంట్ 27శాతం పెరిగిందని చెప్పారు.

# ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత

(మొదటి పేజి తరువాయి)
ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్‌లో పట్టా పొందారు. 1959లో ముంబయి కేంద్రంగా ఉన్న ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేశారు. మరో సంస్థలో క్రియేటివ్ హెడ్‌గా కొనసాగారు. 1962లో తొలి గుజరాతీ డాక్యుమెంటరీ రూపొందించారు. దశాబ్దం తర్వాత ఫీచర్ ఫిల్మ్‌ను ఆయన తెరకెక్కించారు. అనంత్ నాగ్, షాబానా అజ్మీ ప్రధాన పాత్రలో రూపొందిన ఆ చిత్రమే 'అంకుర్'. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో జాతీయ అవార్డు అందుకుంది. 'నిషాంత్', 'మంథన్', 'భూమిక', 'సమర్', 'హరి- భరీ', 'మండి'.. ఇలా బెనెగల్ దర్శకత్వం వహించిన దాదాపు అన్ని సినిమాలు అవార్డు దక్కించుకోవడం విశేషం. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన చివరి చిత్రం 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్' గతేడాది విడుదలైంది. పలు లఘు చిత్రాలు, ధారా వాహికలకూ బెనెగల్ దర్శకత్వం వహించి తనదైన ముద్ర వేశారు. పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, ఏఎన్‌ఆర్ వంటి అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ లెజెండరీ దర్శకుడి మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపాలు తెలిపారు. బెనగల్ మృతికి ప్రధాని మోడీ సహా ప్రముఖులు సంతాపం తెలిపారు.

# నో డిటెన్షన్ విధానం ఎత్తివేత

## కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23 ప్రజావినికిడి:
నో డిటెన్షన్ విధాన్నాన్ని ఎత్తివేస్తూ..పాఠశాల విద్యకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసింది. దీంతో ఇకపై వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని 5, 8 తరగతుల విద్యార్థులు మళ్లీ అదే తరగతిలో చదవాల్సిఉంటుంది. విద్యాహక్కు చట్టం- 2019కు చేసిన సవరణ ప్రకారం దేశ వ్యాప్తంగా 16 రాష్ట్రాలు అందులో తెలుగు రాష్ట్రాలు మినహా, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఇప్పటికే ఈ రెండు తరగతులకు నో డిటెన్షన్ విధానాన్ని తొలగించాయని కేంద్రం పేర్కొంది. గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం.. పరీక్షల్లో విద్యార్థి పైతరగతులకు ప్రమోట్ కావడంలో విఫలమైతే.. మళ్లీ పరీక్ష రాసేందుకు కొంత సమయం ఇస్తారు. ఫలితాల ప్రకటన తేదీకి రెండు నెలల్లోపే మళ్లీ పరీక్ష నిర్వహిస్తారు. ఒకవేళ రీ-ఎగ్జామ్‌లోనూ ఫెయిల్ అయితే.. సదరు విద్యార్థులు మళ్లీ ఆయా తరగతుల్లోనే చదవాల్సి ఉంటుంది. ప్రాథమికోన్నత విద్య పూర్తయినంత వరకు ఏ విద్యార్థినీ బహిష్కరించరాదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నోటిఫికేషన్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని దాదాపు 3వేల కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలలకు వర్తిస్తుందని కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. పాఠశాల విద్య రాష్ట్ర జాబితాలోని అంశం గనక ఈ విషయంలో ఆయా రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు. ఇప్పటికే 16 రాష్ట్రాలు దిల్లీ సహా రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ రెండు తరగతుల విద్యార్థులకు నో డిటెన్షన్ పాలసీని రద్దు చేశాయని సదరు అధికారి పేర్కొన్నారు. హరియాణా, పుదుచ్చేరి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని.. మిగతా రాష్ట్రాలు మాత్రం ఈ విధానాన్నే కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు అధికారి తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా కేంద్రం డిటెన్షన్ విధానం పై గతంలో రాష్ట్రాల నుంచి అభిప్రాయాలను కోరింది. ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. ఇక్కడ 'నో డిటెన్షన్ విధానం' కొనసాగుతున్న విషయం తెలిసిందే.ం

# నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురు

## ముందస్తు బెయిల్ నిరాకరించిన హైకోర్టు



హైదరాబాద్,డిసెంబర్ 23 ప్రజావినికిడి:
తెలంగాణ హైకోర్టులో ప్రముఖ సినీ నటుడు మోహన్‌బాబుకు చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. విలేకరులపై దాడి కేసులో మోహన్‌బాబుపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టు చేయకుండా కోర్టులో ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఆరోగ్య సంబంధిత కారణాలతో ఆయన మందస్తు బెయిల్‌ను కోరారు. మోహన్‌బాబుకు గుండె, నరాల సమస్యలు ఉన్నాయని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన దేశంలో ఉన్నారని కోర్టుకు తెలిపారు. మోహన్‌బాబు ఎక్కడకి వెళ్లలేదని.. మనుమరాలు పుట్టిన రోజు వేడుకల కోసం దుబాయి వెళ్లి వచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు తిరుపతిలో ఉంటున్నట్లుగా న్యాయవాది కోర్టుకు చెప్పారు. అయితే, మోహన్‌బాబుకు బెయిల్ ఇవ్వొద్దని ఏపీపీ కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు మోహన్‌బాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. దిగువ కోర్టును ఆశ్రయించాలని మోహన్‌బాబుకు కోర్టు సూచించింది. ఇటీవల జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద ఆయనకు, పెద్ద కొడుకు విష్ణు, మనోజ్ గొడవలు జరిగిన విషయం తెలిసిందే. అక్కడికి న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు దాడి చేశారు. దాంతో ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అరెస్టు చేయకుండా ఆయన కోర్టును ఆశ్రయించగా.. నిరాశే ఎదురైంది.

# పెట్టుబడులను మరింత ఆకర్షించేలా

(మొదటి పేజి తరువాయి)
సుమారుగా రూ.50 నుంచి రూ.80 వేల కోట్ల వరకు తెలంగాణకు వచ్చేలా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ఏయే ప్రాంతాలు, ఏయే కంపెనీలకు అనుకూలం, గతంలో పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు వాటి అభివృద్ధి తాలుకు వివరాలకు సంబంధించిన నివేదికను కూడా ప్రభుత్వం రూపొందించినట్టుగా సమాచారం. ముఖ్యంగా మెడికల్ టూరిజం, ఐటీ సంస్థల పెట్టుబడులను మరింతగా రాబట్టాలని ప్రభుత్వం వ్యూహాలను రూపొందిస్తున్నట్టుగా తెలిసింది. ఈ పెట్టుబడుల వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్టుగా సమాచారం.
ఈ సంవత్సరం జనవరిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్‌లో పర్యటించి 200ల సంస్థలతో సంప్రదింపులు జరిపి సుమారుగా రూ.40,232 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు నెలకొల్పింది. గతేడాది (2023) దావోస్‌లో తెలంగాణ సాధించిన పెట్టుబడుల మొత్తం కంటే ఇది రెండింతలుగా ప్రభుత్వం పేర్కొంది. అదానీ గ్రూప్, జెఎస్‌డబ్ల్యూ, వెబ్ వర్క్, టాటా టెక్నాలజీస్, బిఎల్ ఆగ్రో, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హోల్డింగ్స్, గోడి ఎనర్జీ, అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఫార్మాసూటికల్స్, క్యూ సెంట్రియో, సిస్ట్రా, ఉబర్, ఓ9 సొల్యూషన్స్ తదితర కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి.గతేడాది అప్పటి పరిశ్రమల మంత్రి కెటిఆర్ ఆధ్వర్యంలో జరిగిన దావోస్ సమ్మిట్‌లో రూ. 19,900 కోట్ల మేరకు పెట్టుబడులపై ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడగా, దానికి ముందు సంవత్సరం (2021) రూ. 4,128 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి. రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం జనవరిలో మూడురోజుల్లో సుమారుగా రూ. 40,232 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. గడిచిన మూడు సంవత్సరాల్లో (2020 నుంచి -23) వరకు వచ్చిన మొత్తం (రూ. 24,528 కోట్లు)తో పోలిస్తే రూ. 15,704 కోట్లు ఎక్కువగా అధికారులు తెలిపారు.

# ప్రమాదాలకు నిలయంగా
# చౌదర్ గూడ ట్రాన్స్ఫార్మర్

- ట్రాన్స్ఫారం చుట్టూ ప్రమాద నివారణ చుట్టు కంచె ఏర్పాటు చేయాలి..
- తక్షణమే విద్యుత్ అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కారం చేయాలి..





ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 23, శంషాబాద్ మండలం పరిధిలోని చౌదర్ గూడ గ్రామంలో చౌదర్ గూడ ప్రాథమిక పాఠశాల పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ఫార్మర్ మూడు ఫీట్ల మెట్టు పైన కూడ పెట్టకుండా రెండు ఫీట్ల హైట్ లో పెట్టారు. పక్కనే ఉన్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ఆడుకుంటు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ ముట్టుకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రమాదాలు జరగకుండా దాని చుట్టూ తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. తెలియకుండా ఎవరైనా ముట్టుకుంటే ప్రమాదం జరిగి మరణించే అవకాశం ఉన్నందున విద్యుత్ అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ ఏర్పాటు చేసి ఎవరికి ప్రభావం జరగకుండా తగు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## శ్రీవర్ధన్ రెడ్డి దంపతులు..అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ..





ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది.అనంతరం దాత శ్రీవర్ధన్ రెడ్డి దంపతుల కూతురు సాత్విక జన్మదిన సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకుముందు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరిగాయి.
ఈ కార్యక్రమం లో అన్నదాత కుటుంబసభ్యులు మరియు అందె బాబన్న,కొప్పుల మదన్ మోహన్ రెడ్డి,గుర్రం రవీందర్ రెడ్డి,చెంది మహేందర్ రెడ్డి,శేరి విష్ణువర్ధన్ రెడ్డికొప్పునురి వెంకటేష్ గుప్త,చాట్ల వెంకటేష్,వంశీ క్రిష్ణ,హరిభూషన్,గజ్జెల ప్రవీణ్,శంకర్ నాయక్,మల్చలం రమేశ్,కుడుముల బాలరాజ్,అలాగే శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,రేటికల్ నందీశ్వర్,కోశాధికారి దాస కృష్ణయ్య,వెంకట్రాంరెడ్డి స్వామి,చేగు వేణుగోపాల్ స్వామి, మల్చలం మురళీ స్వామి,కోటిలింగం స్వామి,వెంకటేష్ స్వామి,వీరేష్ స్వామి,జైహింద్ రెడ్డి స్వామి,సిటీ కేబుల్ వెంకటరెడ్డి,సిటికేబుల్ శ్రీను,పాండు,తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి..

### కత్తి వెంకటస్వామి



ప్రజావినికిడి, (హైదారాబాద్) :
తెలంగాణ లెక్చరర్స్ ఫోరం (టి.ఎల్.ఎఫ్), అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ టి.ఎల్.ఎఫ్ రాష్ట్ర, కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నటువంటి అధ్యాపకులకు 12 నెలల వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే గెస్ట్ లెక్చరర్స్ వేతనాలు వెంటనే విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎయిడెడ్,మోడల్ స్కూల్స్ అధ్యాపకుల జీతాలు,రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్టు లెక్చరర్స్ సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.బీఈడీ లెక్చరర్స్ రిక్రూట్మెంట్ తెలంగాణ లోకల్ అభ్యర్థులను ప్రాధాన్యత కల్పించాలని,డిగ్రీ కాలేజ్ అఫీలేషన్స్ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ ను,విద్యాశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎల్.ఎఫ్ జిల్లా,రాష్ట్ర శాఖ నిర్మాణాలను పూర్తి చేసి 2025 డైరీ, క్యాలెండర్స్ ను ప్రింట్ చేయాలని రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ కార్యక్రమంలో టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి వేణు, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం, చుక్క సైదులు,ఫరీద్, అరుణ్,మార్కండేయ, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు తడి తదితరులు పాల్గొన్నారు.

## స్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
ప్రజావాణి సందర్భంగా జిహెచ్ఎంసి సర్కిల్ 16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలతకు బాగ్ అంబర్పేట్ డివిజన్ లోని భరత్ నగర్ కు చెందిన ఏడెల్లి దప్పు విజయ,దాసరి రాణి, కే.జనాభాయ్,ఏడెల్లి దీపలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేటువంటి కార్యక్రమంలో తమలాంటి నిరుపేదలకు చేయూతనివ్వాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. దానికి సానుకూలంగా స్పందించి తప్పకుండా కృషి చేసే విధంగా చేస్తామని హామీ నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంటు సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్,బాగ్ అంబర్పేట్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఏడెల్లి బాలు,ఏడెల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## 13 లక్షల రూపాయల నిధులతో
### సీసీ రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే-కార్పొరేటర్



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట డివిజన్ పటేల్ నగర్ లో 13 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ పనులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు బస్తీలలో పాదయాత్ర నిర్వహించి స్థానికంగా ఉన్నటువంటి డ్రైనేజీ, రోడ్ ప్యాచ్ వర్క్ సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీగంద్,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,రమేష్,జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న పట్టించుకోరా...?

గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు భగత్ సింగ్ నగర్ వాసుల ధర్నా..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): గత కొన్ని రోజులుగా 128-చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ వద్ద గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు కబ్జా చేస్తుండగా, అధికారులు మాత్రం ఆ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడంపై భగత్ సింగ్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుత్బుల్లాపూర్ లోని గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భగత్ సింగ్ నగర్ లోని దోభిఘాట్ వద్ద గట కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ,ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ దాదాపు 16 రూములను నిర్మించి ఫ్లాట్ కి 50 లక్షల చొప్పున వసూలుచేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారు.ఈ కబ్జా విషయంపై అటు ఎమ్మార్వో అధికారులకు,ఇటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.ప్రభుత్వాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే ఈ ధర్నాకు దిగాము.ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి.ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డు గ్రహీత నడికుడ రఘునాథ్ యాదవ్ కు ఘనంగా సన్మానించిన మిత్ర బృందం..

రఘునాథ్ యాదవ్ చేస్తున్న సమాజ సేవకు తోడ్పాటు నందిస్తాం.
తోటి మిత్రునికి అవార్డు రావడం చాలా సంతోషం అంటున్న సహామిత్రులు



ప్రజావినికిడి,(షాద్ నగర్): సేవారత్న అవార్డు గ్రహీత నడికూడ రఘునాథ్ యాదవ్ ను ఆయన మిత్ర బృందం ఆధ్వర్యంలో వాసవి క్లాత్ స్టార్ లో ఘనంగా సన్మానించి,ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ, సమాజంలో ఎంతో కొంత మనం సంపాదించిన దాంట్లో సాయం చేయడంలోనే నిజమైన మానవత్వం కలిగి ఉంటుందని నడికుడ రఘునాథ్ యాదవ్ చేస్తున్న సమాజ సేవకు తోడ్పాటును అందిస్తామని,వారు వేసే ప్రతి అడుగులకు మా యొక్క సహాయ సహకారాలు కల్పిస్తామని,ఇంతటి గొప్ప సేవా పురస్కారాన్ని అందుకోవడం నిజంగా షాద్ నగర్ వాసులుగా మేము గర్వపడుతున్నామని అన్నారు.రఘునాథ్ యాదవ్ మున్ముందు బీద,మధ్యతరగతి కుటుంబాలకు సేవలందిస్తూ మరెన్నో అత్యున్నత పురస్కారాలు అందుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలభట్ల శివకుమార్, వాసు,ఎంసాని శ్రీనివాస్,నాగిల్ల భవాని ప్రసాద్, విశ్వనాథ్, పెద్దిరామ్మోహన్, గోపాల్ యాదవ్,ఇప్పలపల్లిరవి,తాటి విజయకుమార్,యుగంధర్,మల్చలం రాము,సురేష్,మనోహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ ను అమలు చేయాలని మంత్రికి వినతి పత్రం..



ప్రజావినికిడి, (హైదరాబాద్): వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో కలసి రాష్ట్రంలోని ఆరోగ్య మిత్రాలకు ఇచ్చిన హామీ ప్రకారం డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ను అమలు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య మిత్రాలు ఎవరు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదనీ అతి త్వరలో డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ తో పాటు పెరిగిన జీతం కూడా తప్పక వస్తుందని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య,ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్,రత్నం, నాగరాజ్,అనిల్, రవీందర్,శ్రీనివాస్, కురుమయ్య,నగేష్, రవీందర్,లింగస్వామి, అనుజ,ప్రమీల, సునీత,తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఆక్రమణకు గురైన ఎలక్ట్రికల్ పోల్స్ పై తగిన చర్యలు తీసుకోవాలని

## మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం..

**- పార్కు స్థలం 1100 గజాలకు గాను 600 గజాలే మిగిలింది..**

**- భారత రాష్ట్ర సమితి మణికొండ నాయకులు..**



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): డిసెంబర్ 23,గండిపేట మండల్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లోని రోడ్ నెంబర్ 2 వాస్తవంగా చివరి భాగం పాలకడ స్కూల్ కాంపౌండ్ వాల్ వరకు ఉండవలసిన ప్రాంతంలో కొంతమంది స్వార్థపరులు రెండు బిల్డింగులు కడుతున్న విషయంలో,రోడ్ నెంబర్ 3 అదేవిధంగా 5 లలో వాటితో పాటు ఎలక్ట్రికల్ పోల్స్ ఆక్రమణకు గురైనట్టుగా స్థానికులు తెలియ జేసినారు. ఈ విషయమై సోమవారం రోజు మున్సిపల్ కమిషనర్ ని కలిసి తగు విచారణ జరపాలని,తత్ ప్రశ్చాత్ చర్యలు గైకొనలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే పార్కు స్థలం 1100 గజాలకు గాను 600 గజాలే మిగిలిన విషయము కూడ కమిషనర్ దృష్టికి తేవడం జరిగింది. ఈ ఆక్రమణలను తక్షణమే అరికట్టాలని వారిని కోరడమైనది. అందుకుగాను కమిషనర్ విచారణ చేయిస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కంబగల్ల ధనరాజ్, గుట్టమీద రాఘవేంద్ర, రూపా రెడ్డి,లక్ష్మయ్య, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, మాల్యాద్రి నాయుడు, సుమన్,సుమ,నలిని, అనూష,ప్రవీణ్, సంఘం శ్రీకాంత్, జయరాం,తిరుపతి, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్‌గా జస్టిస్ రామ సుబ్రమణియన్

న్యూఢిల్లీ డిసెంబర్ 23 ప్రజావినికిడి:
జాతీయ మానవహక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నూతన ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. రామ సుబ్రమణియన్ నియమితులయ్యారు. సోమవారం ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు.ఎన్‌హెచ్‌ఆర్‌సి ఛైర్మన్ అరుణ్ కుమార్ మిశ్రా పదవీకాలం జూన్1న ముగిసింది. అప్పటి నుంచి ఛైర్‌పర్సన్ పదవి ఖాళీగా ఉంది. మిశ్రా పదవీ విరమణ తరువాత ఎన్‌హెచ్‌ఆర్‌సీ సభ్యురాలు విజయభారతీ తాత్కాలికంగా ఆ స్థానంలో కొనసాగారు. తాజాగా పూర్తి ఛైర్మన్‌గా జస్టిస్ వి. రామ సుబ్రమణియన్ బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా మానవహక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన ఈ కమిషన్‌కు ఛైర్మన్‌గా సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తులు లేదా ఇతర రిటైర్ జడ్జీలను నియమిస్తారు. ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు



ఛైర్మన్‌కు రాష్ట్రపతి బాధ్యతలు అప్పగిస్తారు. గతంలో మాజీ సీజేఐలు హెచ్ఎల్ దత్తు , కేజీ బాలక్రిష్ణన్ కూడా హెచ్‌ఆర్‌సి పదవిలో ఉన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఎక్స్‌పోస్టులో సభ్యులుగా శ్రీప్రియాంక్ కనూంగో, డాక్టర్ జస్టిస్ బిద్యుత్ రంజన్ సారంగి(రిటైర్డ్) నియామకమైనట్టు తెలియజేసింది. కనూంగో ఇదివరకు నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్)చైర్‌పర్సన్‌గా పనిచేశారు. కమిషన్ సభ్యునిగా తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని ఆయన సోమవారం వెల్లడించారు. ఇదివరకటి ఛైర్మన్ అరుణ్ కుమార్ మిశ్రా మాజీ సుప్రీం కోర్టు జడ్జి కాగా, సీజేఐ కాకుండా ఎన్‌హెచ్‌ఆర్‌సి చీఫ్‌గా పదవి పొందిన ఘనట ఆయనదే. 2019 మానవ హక్కుల చట్టం సవరణ అయిన దగ్గర నుంచి ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఎన్‌హెచ్‌ఆర్‌సీ చీఫ్‌గా నియామకమైన వి. రామసుబ్రమణియన్ 2019లో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జన్మించిన రామసుబ్రమణియన్ 1983లో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి 23 సంవత్సరాల పాటు చెన్నైహైకోర్టు న్యాయవాదిగా పనిచేశారు. 2019 సెప్టెంబరు నుంచి 2023 జూన్ 30 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు.

# క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకేఒక సీఎం కేసీఆర్

## ప్రతీ క్రిస్మస్ వేడకల్లో గిఫ్టులు బీఆర్ఎస్ పాలనలో అన్ని మతాలకు ప్రాధాన్యం : హరీశ్‌రావు

మెదక్,డిసెంబర్ 23 ప్రజావినికిడి: క్రిస్మస్‌ను అధికారికంగా నిర్వహించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రతి క్రిస్మస్‌కు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారని చెప్పారు. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసన్నారు. మెదక్ చర్చి వందేండ్ల వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వందేండ్లుగా ఆసియాలోనే రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా మెదక్ చర్చి వర్ధిల్లుతున్నదని చెప్పారు. కల్లోల జగతికి శాంతి సందేశం అందించిన కరుణామయుడి గొప్ప ప్రార్థనా మందిరంగా ప్రఖ్యాతి



గాంచిందన్నారు. చర్చి నిర్మాణాన్ని ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ 1914లో ప్రారంభించారని, 1924 డిసెంబర్ 25న పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మనువడు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. 1914లో మెదక్ ప్రాంతంలో తీవ్ర కరువు ఉండేది. ప్రజలు ఆకలితో అలమటించేవారు. చార్లెస్ వాకర్ ఫాస్నెట్ కరువుతో అల్లాడుతన్న ప్రజలను చూసి చలించారు. ఉచితంగా కాకుండా ప్రజలకు పని చూపి, వారి ఆకలి తీర్చాలని సంకల్పించారు. అలా వారిచేత ఏసుక్రీస్తు మందిరం నిర్మిస్తూ, వారి ఆకలిని తీర్చారు. చారిత్రాకమైన ఈ చర్చి మెదక్ జిల్లాలో ఉండటం మనకే కాదు, యావత్ తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణం. కేసీఆర్ ప్రభుత్వం పోయి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయింది. గత తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులకు కేసీఆర్ గారు ఏం చేశారు? ఎంత బాగా చూసుకున్నారో అందరికీ తెలుసు. క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటించి, ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ ను అధికారికంగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. క్రిస్మస్ డే మరుసటి రోజు జరుపుకునే బాక్సింగ్ డేను సెలవుగా ప్రకటించారు. అంటే డిసెంబర్ 25తో పాటు 26న కూడా ఘనంగా పండుగ జరుపుకునేలా రెండు రోజులు సెలవు ఇచ్చారు. ప్రతి క్రిస్మస్ పండుగ నాడు పేద క్రిస్టియన్లకు గిఫ్ట్ ఇచ్చారు. కేసీఆర్.. ఒక్క మతమని కాదు, హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు ఇలా అన్ని మతాలను సమానంగా గౌరవించి, వారు సంతోషంగా జీవించేలా చూశారు. అన్ని వర్గాలు బాగున్నాయి కాబట్టే హైదరాబాద్, తెలంగాణ భిన్నత్వంలో ఏకత్వం అనడానికి నిదర్శనంగా నిలుస్తున్నది. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. శాంతి, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళి ఆచరణీయం. ప్రజలందరికి సుఖ శాంతుల కలగాలని ఆ యేసును ప్రార్థిస్తున్నాను. మరొక్కసారి క్రిస్టియన్ సోదర సోదరీమణులకు శుభాంక్షలు తెలుపుతున్నాను.' అని హరీశ్ రావు అన్నారు.

# రెచ్చగొట్టే ప్రశ్నలతో సహనం కోల్పోయా క్షమించండంటూ సీపీ ఆనంద్ పోస్ట్

హైదరాబాద్,
డిసెంబర్ 23 ప్రజావినికిడి:
జాతీయ మీడియాను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలకు గానూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ క్షమాపణలు చెప్పారు. సంధ్య థియేటర్ ఘటనపై నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో తాను సహనం కోల్పోయానని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెబుతూ ట్వీట్ పెట్టారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనపై నిజనిజాలను వెల్లడించేందుకు ఆదివారం ప్రెస్ మీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రోజు థియేటర్ వద్ద ఏం జరిగిందో తెలిపే వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన



సమాధానాలిచ్చారు. ఈ క్రమంలో నేషనల్ మీడియాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటనకు జాతీయ మీడియా మద్దతు ఇస్తోందంటూ వ్యాఖ్యానించారు. సీపీ వ్యాఖ్యలను జర్నలిస్టులు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెచ్చగొట్టే ప్రశ్నలు వేయడంతో సహనం కోల్పోయినట్లు వివరణ ఇచ్చారు. ఆ సమయంలో తాను కాస్త సంయమనం పాటించాల్సింది అన్నారు. తాను చేసింది పొరపాటుగా గుర్తించి.. నేషనల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటన్నట్లు తెలిపారు. ఈ మేరకు క్షమాపణలు చెప్పారు. సీపీ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# ఎగ్జామ్ ఫారాలపై 18 శాతం జిఎస్‌టి భారమా?..

## ప్రియాంక ధ్వజం



న్యూఢిల్లీడిసెంబర్ 23 ప్రజావినికిడి: బీజేపీ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించలేదు కానీ ఎగ్జామ్ ఫారాలపైన, ఉద్యోగాల దరఖాస్తు పత్రాలపైన మాత్రం 18 శాతం జిఎస్‌టి భారం మోపుతోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ధ్వజమెత్తారు. పైసాపైసా కూడబెట్టి తమ పిల్లలను పరీక్షలకు సిద్ధం చేసే తల్లిదండ్రుల కలలను ఈ విధంగా ఆదాయ వనరుగా మార్చుకుంటోందని విమర్శించారు. సుల్తాన్‌పూర్ లోని కల్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ అప్లికేషన్ ఫారంపై 18 శాతం జిఎస్‌టి విధించిందని ప్రియాంక ఉదహరించారు. ఇది 'నిలువుదోపిడి' అని ఆరోపించారు.“బీజేపీ యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. ఎగ్జామ్ ఫారాలపై మాత్రం జిఎస్‌టి 18 శాతం వసూలు చేస్తూ గాయాలపై మరింత కారం చల్లుతోంది. ఆ ఫారం దాఖలు చేసిన తరువాత ఎగ్జామ్ పేపర్ ప్రభుత్వ వైఫల్యం వల్ల లేదా అవినీతి వల్ల లీకైతే, అభ్యర్థుల సొమ్ము అంతా వృధాయే” అని వ్యాఖ్యానించారు.

# గాజాపై ఇజ్రాయెల్ దాడులు.. 22 మంది మృతి



జెరూసలెం డిసెంబర్ 23 ప్రజావినికిడి: రం ఉదయం వరకు ఇజ్రాయెల్ సాగించిన వైమానిక దాడుల్లో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నారు. మువాసీ ఏరియాలో ఇజ్రాయెల్ ప్రకటించిన మానవతా జోన్‌లోని శరణార్థి శిబిరంపై సోమవారం జరిగిన దాడిలో ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు సహాయం అందిస్తున్న కాన్వాయ్‌పై జరిగిన దాడిలో మృతి చెందారని నాసర్ ఆస్పత్రి రికార్డులు చెబుతున్నాయి. మువాసీలో కారుపై జరిగిన దాడిలో ఇద్దరు చనిపోయారు. వేరే దాడిలో ఒకరు చనిపోయారు. డెయిర్ అల్ బలా నగరంలో శరణార్థుల శిబిరంగా మారిన స్కూలుపై వైమానికదాడి వల్ల ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని అల్ అక్సా మార్టైర్స్ ఆస్పత్రి వెల్లడించింది. ప్రజల్లో కలిసి ఉంటున్న ఉగ్రవాదులపై నే తాము దాడులు జరిపినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఆదివారం రాత్రి బాగా పొద్దుపోయాక మానవతా జోన్‌లో హమాస్ మిలిటెంట్‌ను టార్గెట్ చేసి దాడి చేసినట్టు పేర్కొంది.

# ట్రంప్ పాలకవర్గంలో మరో భారత అమెరికన్



శాన్‌ఫ్రాన్సిస్కో: డిసెంబర్ 23 ప్రజావినికిడి: అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈసారి తన కార్యవర్గంలో భారత అమెరికన్లకు ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారు. ఇప్పటికే పలువురు భారత సంతతికి చెందిన నేతలకు కీలక బాధ్యతలు అప్పగించిన ట్రంప్, తాజాగా తన పాలకవర్గంలో మరో భారత అమెరికన్ వ్యాపారవేత్తకు చోటు కల్పించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై వైట్‌హౌస్ సీనియర్ పాలసీ అడ్వైజర్‌గా వెంచర్ క్యాపిటలిస్ట్ శ్రీరామ్ కృష్ణన్ ను నియమిస్తున్నట్టు ప్రకటించారు. “వైట్‌హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీలో సీనియర్ సలహాదారుగా శ్రీరామ్ కృష్ణన్ పనిచేయనున్నారు. వైట్‌హౌస్ ఏఐ క్రిప్టో జార్ డేవిడ్ ఒ శాక్స్‌తో కలిసి ఆయన పనిచేస్తారు. కృత్రిమ మేథతో అమెరికన్ నాయకత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారు” అని ట్రంప్ వెల్లడించారు.

# రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ బాసట

## 50 లక్షల చెక్కు అందచేత




హైదరాబాద్,డిసెంబర్ 23 ప్రజావినికిడి:
సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి 'పుష్ప' చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థికసాయం అందించింది. మైత్రీ మూవీస్ సంస్థ నిర్మాత నవీన్ సోమవారం రూ. 50లక్షల చెక్కును మృతురాలి కుటుంబానికి అందించారు. తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేవతి భర్తను పరామర్శించి చెక్కును అందించారు. 'తొక్కిసలాట ఘటనలో రేవతి చనిపోవడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి తీరనిలోటు. ప్రస్తుతం బాబు శ్రీతేజ్ కోలుకుంటున్నాడు. బాధిత కుటుంబానికి మా వంతు సాయం చేయడానికి ఇక్కడకు వచ్చాం. వారి కుటుంబానికి ఎప్పటికీ అండగా నిలబడతాం' అని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్‌లు తెలిపారు.

## కోలుకుంటున్న బాలుడు శ్రీతేజ్

హైదరాబాద్,డిసెంబర్ 23 ప్రజావినికిడి: :సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి.. దాదాపు మూడు వారాలుగా కోమాలో ఉన్న శ్రీతేజ్ హెల్త్ బులిటెన్‌ను కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం విడుదల చేసింది. ప్రస్తుతం శ్రీ తేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని, వెంటిలేటర్ లేకుండానే శ్వాస తీసుకుంటున్నాడని ఈ హెల్త్ బులిటెన్‌లో డాక్టర్స్ తెలిపారు. ఆదివారం కంటే సోమవారం అతని ఆరోగ్యం మెరుగైందని, కాకపోతే.. జ్వరం పెరుగుతోందన్నారు. అలాగే వైట్ బ్లడ్ సెల్స్, మిగితా సెల్స్ అన్ని ఇప్పుడిప్పుడే ఇంప్రూవ్ అవుతున్నాయి అని చెప్పారు. ఫుడ్ తీసుకోగలుగుతున్నాడని వెల్లడించారు. అయితే నాడీ వ్యవస్థ పనితీరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించలేదన్నారు.

# వరుస నష్టాలకు బ్రేక్...

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్



డిసెంబర్ 23 ప్రజావినికిడి:
భారత స్టాక్ మార్కెట్ వరుస నష్టాలకు బ్రేక్ పడింది. కొనుగోళ్ల అండతో నేడు స్టాక్ మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. 498 పాయింట్ల వృద్ధితో సెన్సెక్స్ 78,540కు పెరిగింది. అదే బాటలో నిఫ్టీ కూడా 165 పాయింట్ల లాభంతో 23,753 వద్ద ముగిసింది. జేఎస్ డబ్ల్యూ స్టీల్, ఐటీసీ, టెక్ మహీంద్రా, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, టైటాన్, ఎస్ బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల బాటలో పయనించాయి.
జొమాటో, మారుతి, నెస్లే ఇండియా, హెచ్ సీఎల్ టెక్, బజాజ్ ఫిన్ సర్వ్, టీసీఎస్, టాటా మోటార్స్, ఏషియన్ పెయింట్స్, పవర్ గ్రిడ్ షేర్లు నష్టాలు చవిచూశాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక

# డాకు మహారాజ్ 'చిన్ని'.. హార్ట్ టచింగ్!



సంక్రాంతి సీజన్ అంటేనే తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్ద పండగ. ఇక అందులో క్లాస్ మాస్ ఆడియెన్స్ ను ఆకట్టుకునే హీరోలలో కొందరు మాత్రమే ఉంటారు. ఇక అలాంటి వారిలో బాలయ్య ఒకరు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ హీరోగా 'డాకు మహారాజ్' సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాకు బాబీ కొల్లి దర్శకత్వంలో వస్తుండగా, సితార ఎంటర్టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ, సాయి సౌజన్య అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ? ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్, గ్లింప్స్‌తోనే సినిమాపై హైప్ క్రియేట్ చేయగా, తమన్ మ్యూజిక్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించబోతున్నారు. ఇటీవల విడుదలైన తొలి గీతం 'ది రేజ్ ఆఫ్ డాకు'కి విశేషమైన స్పందన వచ్చింది. ఇక ఇప్పుడు రెండవ పాట 'చిన్ని' విడుదలై మరో సూపర్ హిట్‌గా నిలిచింది. తమన్ అందించిన సంగీతం, అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం 'చిన్ని' పాటకు అసలు జీవం పోశాయి. "నువ్వు తే అంటే నీ ముందు తారా తీరాలే" వంటి భావోద్వేగపూరితమైన లైన్స్ ప్రేక్షకుల మనసులను హత్తుకునేలా ఉన్నాయి. విశాల్ మిశ్రా తన మధుర గాత్రంతో పాటకు మరింత అందాన్ని జోడించాడు. లిరికల్ వీడియోలో చూపించిన విజువల్స్ ఊటీ నేపథ్యానికి కొత్త ఒరవడిని తెచ్చాయి. బాలయ్య, చిన్నారి మధ్య కనిపించే బంధం ప్రేక్షకుల గుండెల్ని తాకేలా ఉంది. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణ పాత్ర పెద్దలకు, పిల్లలకు, ప్రతి వర్గానికి ఆసక్తిని రేకెత్తించేలా ఉంది. ఈ పాట ద్వారా ఆయన రక్షకుడి పాత్రలో కనిపిస్తున్నారు. కుటుంబం, ప్రేమ, బాధ్యత వంటి అంశాలను తనదైన శైలిలో అద్భుతంగా ప్రదర్శించబోతున్నారు. 'చిన్ని' పాట బాలయ్య పాత్రకు మరో కొత్త కోణాన్ని జోడించిందని చెప్పుకోవచ్చు. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించబోతుండగా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా వంటి తారాగణం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. లిరికల్ వీడియోలో ఊర్వశి, చాందిని చౌదరి తళుక్కున మెరిసి అందరినీ ఆకట్టుకున్నారు. డైరెక్టర్ బాబీ కొల్లి మేకింగ్ తో పాటు, ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్, కళాదర్శకుడు అవినాష్ కొల్లా వర్క్ చేసిన విధానం మరింత హైలెట్ అని మేకర్స్ చెబుతున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను నిరంజన్ దేవరమానే నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రతి ఫ్రేమ్‌లోనూ హైక్వాలిటీ టెక్నికల్ వర్క్ కనిపించనుందని తెలుస్తోంది. 'డాకు మహారాజ్' 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. జనవరి 12న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. సంక్రాంతి బరిలో ఈ చిత్రం రికార్డుల మోత మోగించనుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పాటలు, టీజర్‌తో ఇప్పటికే మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, విడుదలకు ముందు మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయం.

# ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూత



ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనగల్ కన్నుమూశారు. సాయంత్రం 6.30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 90 సంవత్సరాలు. శ్యామ్ బెనగల్ గత కొన్నిరోజులుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్నట్లుగా తెలుస్తోంది. తన తండ్రి మృతి చెందారని కూతురు పియా బెనగల్ తెలిపారు. శ్యామ్ బెనగల్‌ను భారత ప్రభుత్వం 1976లో పద్మశ్రీతో, 1991లో పద్మభూషణ్‌తో సత్కరించింది. అంకుర్, మండీ, నిషాంత్, మంథన్, జుబేదా, సర్దారీ బేగం, నేతాజీ సుభాష్ చంద్రబోస్-ది ఫర్‌గాటెన్ హీరో తదితర సినిమాలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. ఎనిమిది సార్లు జాతీయ అవార్డులు అందుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనం. శ్యామ్ బెనగల్ 1934 డిసెంబర్ 14న హైదరాబాద్ సంస్థానంలో జన్మించారు. కొంకణి మాట్లాడే చిత్రాపూర్ సారస్వత బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. శ్యామ్ బెనగల్ తండ్రి శ్రీధర్ బెనగల్. కర్ణాటకకు చెందిన శ్రీధర్ బెనగల్ ఫొటోగ్రాఫర్. శ్యామ్ బెనగల్‌కు సినిమాల పట్ల ఆసక్తి కలగడానికి తండ్రి కారణం. తన తండ్రి ఇచ్చిన కెమెరాతో 12 ఏళ్ల వయస్సులోనే శ్యామ్ బెనగల్ తన మొదటి చిత్రాన్ని రూపొందించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో మాస్టర్ డిగ్రీ సంపాదించారు. హైదరాబాద్ ఫిల్మ్ సొసైటీని స్థాపించారు.

శ్యామ్ బెనగల్ పది రోజుల క్రితం... డిసెంబర్ 14న తన 90వ పుట్టిన రోజు వేడుకలను కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య జరుపుకున్నారు. ఈ వేడుకలో నటులు కుల్‌భూషణ్ ఖర్బంద, నసీరుద్దీన్ షా, దివ్యా దత్తా, షబానా అజ్మీ, రజత్ కపూర్, అతుల్ తివారి, ఫిల్మ్ మేకర్ కమ్ యాక్టర్ కునాల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇసారి ఆ తప్పు జరగదు : ప్రశాంత్‌నీల్

ప్రభాస్ 'సలార్' సినిమా విడుదలై ఏడాది పూర్తయింది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 700కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. ఈ సినిమా చివర్లో దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2 శౌర్యాంగపర్వం'ను కూడా ప్రకటించేశాడు. దాంతో అభిమానులు సెకండ్ పార్ట్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో వారందరికోసం 'సలార్ 2' అప్‌డేట్‌ని ఇచ్చేశారు ప్రశాంత్‌నీల్. ఆయన మాట్లాడుతూ ' 'సలార్' భారీ విజయాన్ని సాధించినా.. ఒక దర్శకుడిగా ఆ సినిమా విషయంలో పూర్తి సంతృప్తిగా లేను. ఎక్కడో 'కేజీఎఫ్' ఛాయలు ఆ సినిమాలో కనిపిస్తుంటాయి. 'సలార్ 2 శౌర్యాంగపర్వం'లో మాత్రం ఆ తప్పు జరగదు. ఓ కొత్త సినిమాను ప్రేక్షకులు చూస్తారు.' అని చెప్పుకొచ్చారు. ఇంకా మాట్లాడుతూ 'ఈ కథ రాసుకున్నప్పుడే రెండు భాగాలుగా తీయాలని నిర్ణయించుకున్నా. ఎందుకంటే ఇది దేవా-వరదా అనే ఇద్దరు స్నేహితుల కథ. మలుపులు, కుదుపులు లేకపోతే కథ రక్తికట్టదు. స్నేహం సాఫీగా సాగితే కిక్కుండదు. అందుకే.. కష్టమైనా సరే.. వారిద్దర్నీ విడగొట్టాలి. వారి మధ్య ఓ పెద్ద అపార్థం సృష్టించాలి. ఒకరినొకరు అపార్థం చేసుకోవాలి. శత్రువులుగా మారాలి. ఈ తర్వాత ఏమైంది? అనేది తెరపైనే చూడాలి. దాన్ని ఇప్పుడే రివీల్ చేయలేను.' అంటూ నవ్వేశారు ప్రశాంత్‌నీల్.

# ఒకే ఫ్రేమ్ లో చరణ్, తారక్.. ఎన్నాళ్లకెన్నాళ్లకు..



టాలీవుడ్ స్టార్ హీరోలు రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ మధ్య బాండింగ్ గురించి అందరికీ తెలిసిందే. ఆర్ఆర్ఆర్ మూవీతో వాళ్ళ ఫ్రెండ్ షిప్ గురించి వరల్డ్ వైడ్ గా రివీల్ అయిపోయింది. ఇద్దరూ అంత క్లోజా అని చాలా మంది షాకయ్యారు. ఆర్ఆర్ఆర్ ప్రమోషన్స్ లో ఇద్దరూ కలిసి మామూలుగా సందడి చేయలేదు. ఓ రేంజ్ లో ఎంటర్టైన్ చేశారు. సినిమా రిలీజ్ అయ్యాక అనేక అవార్డులు వేడుకల్లో ఇద్దరూ కలిసి కనిపించారు. ఫ్యామిలీస్ తో కూడా అటెండ్ అయ్యారు. ఆ తర్వాత ఇప్పటి వరకు ఒకే ఫ్రేమ్ లో కనిపించలేదు. దీంతో ఆ మధ్య.. ఆర్ఆర్ఆర్ షూటింగ్ టైమ్ లో జరిగిన చరణ్ బర్త్ డే వేడుకకు సంబంధించిన వీడియో వైరల్ అవ్వగా.. మళ్లీ ఎప్పుడు అన్నా ఇలా అని నెటిజన్లు కామెంట్లు పెట్టారు.అయితే ఇప్పటి వరకు మళ్ళీ చరణ్, తారక్ కలుసుకున్నారో లేదో తెలియదు కానీ.. ఫ్యాన్స్ కు మాత్రం కనిపించలేదు. ఆ మధ్య ఓ సారి బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ఎదురుపడ్డారు. కానీ ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత ఒకే చోట కనిపించి సందడి చేశారు. వారితో పాటు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్, డైరెక్టర్ బుచ్చిబాబు ఉన్నారు. ఇప్పుడు ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా.. ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఎన్నాళ్లకెన్నాళ్లకు.. అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. తమ సోషల్ మీడియా వాల్స్ లో ఫోటోలు షేర్ చేసుకుంటున్నారు. సూపర్ మూమెంట్ అని సందడి చేస్తున్నారు. అయితే తమన్ తొలుత ఆ పిక్ ను షేర్ చేస్తూ.. డోప్ మూమెంట్.. వాట్ ఏ ఫన్.. బ్రదర్స్ లవ్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే చరణ్, తమన్.. రీసెంట్ గా అమెరికా వెళ్లిన విషయం తెలిసిందే. డల్లాస్ లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం వారిద్దరూ యూఎస్ వెళ్లారు. ఇప్పుడు తమన్ పిక్ షేర్ చేయడంతో ఎన్టీఆర్.. అక్కడే ఉన్నారా అని కొందరు క్వశ్చన్ చేశారు. అయితే అమెరికా నుంచి గేమ్ ఛేంజర్ టీమ్ ఇండియా వచ్చేసింది. దీంతో ఎక్కడ కలిశారోనని డిస్కస్ చేసుకున్నారు. ఇంతలో డైరెక్టర్ బుచ్చిబాబు.. కూడా చరణ్, తారక్ తో దిగిన పిక్ ను పోస్ట్ చేశారు. తన ఫేవరెట్ హీరోస్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దీంతో చరణ్, తమన్, బుచ్చిబాబు, తారక్ అంతా దుబాయ్ లోని ఓ ఈవెంట్ లో కలిసినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో దిగిన పిక్స్ ను పోస్ట్ చేసినట్లు సమాచారం. సందర్భం ఏదైనా.. తమన్, బుచ్చిబాబు షేర్ చేసిన పిక్స్.. ఇప్పుడు ఓ రేంజ్ లో ట్రెండ్ అవుతున్నాయి. అందరినీ అట్రాక్ట్ చేస్తూ సందడి చేస్తున్నాయి.



# కియరా గేమ్ ఛేంజింగ్ లుక్ వైరల్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'గేమ్ ఛేంజర్'లో కథానాయికగా నటిస్తోంది కియరా అద్వాణీ. శంకర్ లాంటి గ్రేట్ డైరెక్టర్ సినిమాలో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించింది. గేమ్ ఛేంజర్ సంక్రాంతి బరిలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రథమార్థం అద్భుతంగా వచ్చిందని పుష్ప దర్శకుడు సుకుమార్ ప్రశంసలు కురిపించారు. ఇక డల్లాస్ (అమెరికా)లో ప్రీరిలీజ్ ఈవెంట్లో రామ్ చరణ్ బృందం సందడి చేయగా, అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు ఇంటర్నెట్ లో వైరల్ అయ్యాయి. ఇంతలోనే చిత్రకథానాయిక కియరా అద్వాణీ గేమ్ ఛేంజర్ ప్రచారానికి తాను సైతం అంటూ బరిలోకి దిగింది. ఇంతకుముందే గేమ్ ఛేంజర్ మొదటి పాట కోసం తెరవెనక ప్రాక్టీస్ ఎలా ఉంటుందో ఆవిష్కరించే ఓ డ్యాన్స్ వీడియోను కియరా పోస్ట్ చేసింది. కియారా డిస్నీల్యాండ్ ని తలపించే సెట్‌లో 13 రోజుల పాటు పాటను చిత్రీకరించడం ఇదే మొదటిసారి అని వెల్లడించింది. ప్రాక్టీస్ సెషన్స్ కి సంబంధించిన ఓ వీడియో క్లిప్‌ను షేర్ చేస్తూ.. కియరా ఇలా వ్యాఖ్యానించింది. గేమ్ ఛేంజర్ మొదటి షెడ్యూల్ కోసం రిహార్సల్‌లో మొదటి రోజు స్నీక్ పీక్ ఇది. ఎస్.శంకర్ సర్ అందంగా రూపొందించిన చధోప్ పాట చిత్రీకరణతో సినిమాను ప్రారంభించాము" అని తెలిపింది. ఎప్పుడూ కొత్తదనాన్ని నేర్చుకోవడం చేసే పనికి అందం. కొత్త స్టైల్ డ్యాన్స్.. బ్‌స్టెప్/క్లాసికల్/రోబోటిక్/హిప్ హాప్.. నృత్యాలివి. నాకు తెలిసిన అత్యుత్తమ డ్యాన్సర్‌లలో ఒకరైన తో స్టెప్పులు వేయడం ఎల్లప్పుడూ సరదాగా ఉంటుంది" అని కియరా రాసింది. థమన్ ప్రత్యేక బీట్స్, మనీష్ మల్హోత్రా అద్భుతమైన కాస్ట్యూమ్స్... మెహక్ ఒబెరాయ్ అద్భుతమైన మేకప్ ని అందించారని కూడా కియరా వెల్లడించింది. ప్రస్తుతం గేమ్ ఛేంజర్ నుంచి కియరా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో ట్రెండింగ్ గా మారింది. దీనిలో పసుపు రంగు ఛమ్కీ స్ట్రిప్ డ్రెస్ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది.




# కిచ్చా సుదీప్ 'మ్యాక్స్'.. తెలుగు ట్రైలర్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కు టాలీవుడ్ లో కూడా మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. తెలుగులో పలు సినిమాల్లో నటించి సూపర్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ ఈగతో బాగా దగ్గరయ్యారు. ఆ తర్వాత బాహుబలిలో కూడా నటించి మెప్పించారు. అలా పాన్ ఇండియా రేంజ్ లో పరిచయం అయ్యారు. అయితే ఆయన నటించిన కన్నడ సినిమాలు.. తెలుగులో కూడా సందడి చేస్తున్నాయి. టాలీవుడ్ మూవీ లవర్స్ ను అలరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన అప్ కమింగ్ మూవీ, యాక్షన్ థ్రిల్లర్ మ్యాక్స్.. తెలుగులో కూడా విడుదల కానుంది. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. త్వరలో థియేటర్లలో సందడి చేయనుంది. వరలక్ష్మి శరత్‌కుమార్, సంయుక్త, సుకృత, సునీల్ కీలక పాత్రలు పోషించిన మ్యాక్స్ చిత్రాన్ని వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ బ్యానర్స్‌పై కలైపులి ఎస్ థాను నిర్మించారు. డిసెంబర్ 27న థియేటర్లలో రిలీజ్ అవ్వనున్న ఆ సినిమాపై ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ అయింది. పోస్టర్స్ సహా అప్డేట్స్.. మూవీపై పాజిటివ్ హైప్ క్రియేట్ చేశాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ తెలుగు ట్రైలర్ ను రీసెంట్ గా రిలీజ్ చేయగా.. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సినిమాపై అంచనాలు పెంచుతోంది. అయితే అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ రోల్ లో కిచ్చా సుదీప్ ఓ రేంజ్ లో సందడి చేయనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. మా పొలిటికల్ కెరియర్ కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్ అంటూ వచ్చిన డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమవ్వగా.. సునీల్ కత్తి పట్టుకుని ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత రెండు హత్యలు జరిగినట్లు చూపించారు. ఇంతలో రెండు కత్తులతో హీరో కిచ్చా సుదీప్.. యాక్షన్ సీన్ లో కనిపించారు. అనంతరం ఓ రేంజ్ లో యాక్షన్ సీన్స్ ఉన్నాయి. అయితే స్టోరీ లైన్ క్లారిటీగా చెప్పని మేకర్స్.. ట్రైలర్ ను మాత్రం ఇంట్రెస్టింగ్ గా కట్ చేశారు. కిచ్చా సుదీప్, వరలక్ష్మి శరత్ కుమార్ తమ పాత్రల్లో ఒదిగిపోయారు. డైలాగ్స్ అదిరిపోయాయి. అజనీష్ లోక్ నాథ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అయితే వేరే లెవెల్ అని చెప్పాలి. మొత్తానికి మ్యాక్స్ సినిమా ట్రైలర్.. ఓవరాల్ గా అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతోంది. మరి మీరు చూశారా? లేదా?

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613